కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 22 సెప్టెంబర్ 2025




హైద్రాబాద్ లో దేవగుడి సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి

# వర్షానికి నేలకొరిగిన వరి పంట

- లబోదిబోమంటున్న రైతులు
- పట్టించుకోని వ్యవసాయాధికారులు

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి వరి పంట దెబ్బతినడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతు రాజారెడ్డి మాట్లాడుతూ వరి పంట ఈ వర్షాలకు పూర్తి పడిపోవడంతో నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. చేతికొచ్చిన పంట నేలకొరగడంతో నష్టం జరిగిందని సచివాలయానికి వెళ్లి అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు తెలిపినా ఆయన ఏమాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఒక్క సారిగా చేతికొచ్చిన పంట నష్టం రావడం బాధాకరమన్నారు. అధికారులు స్పందించి రైతన్నలను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఏది ఏమైనా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వర్షంతో పంట నష్టం జరిగిందని చెప్పినా స్పందించడం లేదని కనీసం పంటను పరిశీలించిన దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



ప్రతి ఏటా సోమశిల వెనుక జలాలతో కష్టాలు

# పలు గ్రామాలకు రాకపోకలు బంద్



పెన్న పేరూరును చుట్టుముట్టిన బ్యాక్ వాటర్



ఎన్ఆర్ పురం లో నీట మునిగిన వరి పంట



టంగుటూరి ఓబిలి మధ్య రాకపోకలు బంద్

**రాజంపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** సోమశిల వెనుక జలాలతో ఉమ్మడి కడప జిల్లాలోని సుమారు 30 గ్రామాల ప్రజలు ప్రతి సంవత్సరం కష్టాలు పడుతున్నారు. సోమశిల ప్రాజెక్టులో 72 టీఎంసీలు నీటి నిల్వ దాటిందంటే ఆ గ్రామాలకు కష్టాలే. రాకపోకలు నిలిచిపోవడం గ్రామాల్లో చుట్టూ వెనుక జలాలు ఇబ్బందులు చేయడం, పంటలు మునిగిపోవడం లాంటి కష్టాలు చుట్టుపడుతున్నాయి. కొన్ని గ్రామాలకు నష్టపరిహారం అందడం, మరికొన్ని గ్రామాలకు పొలాలకు నష్టపరిహారం రావడం, గ్రామంలోని కట్టడాలకు నష్ట పరిహారం చెల్లించ లేకపోవడంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ప్రాజెక్టులో కొన్ని రోజులపాటు నీరు నిల్వ ఉండడంతో పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సమ్మతించడము లేదు. అయితే అన్ని రోజులు వారికి కష్టాలు తప్పడం లేదు. అట్లూరు మండలంలో వేములూరు గ్రామం వద్ద హైలెవల్ వంతెన నిర్మించాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది .22 కోట్ల నిధులు కూడా మంజూరు చేశారు.అయితే ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడంతో సోమశిల వెనుక జలాలతో సుమారు 20 గ్రాముల ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. నారా లోకేష్ బద్వేల్ నియోజకవర్గం పర్యటన సందర్భంగా హైలైవల్ వంతెన నిర్మిస్తామని చెప్పారని ,ఇంతవరకు అతీగతి లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పెనగలూరు మండలంలో వెనుక జలాలతో ఎన్ఆర్ పురంలో వరి పంట సాగు చేసిన రైతులు లబోదిబోమంటున్నారు. సోమశిల వెనుక జలాలు వరి పంటను ముంచేశాయి. తమకు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఒంటిమిట్ట మండలంలో పెద్ద పేరూరు పంచాయతీలో వెనుక జలాలు గ్రామాన్ని చుట్టుముట్టాయి. ఇప్పటికే పొలాలు నీట మునిగాయి. పొలాలకు నష్ట పరిహారం చెల్లించారు. అయితే గ్రామానికి నష్టపరిహారం చెల్లించకపోవడంతో 72 టీఎంసీలు దాటితే గ్రామంలో ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు అన్నమయ్య ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో చెయ్యేరు నిధులు నీటి ప్రవాహం తో టంగుటూరు ఓబిలి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దశాబ్దాలుగా చేయ్యేరు నదిపై హై లెవెల్ వంతెన నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. దీనికి తోడు సోమశిల వెనుక జనాలు కూడా ఈ ప్రాంతంలో ప్రజలను అష్ట కష్టాలకు గురిచేస్తున్నాయి. పొత్తపి పొలాలకు నష్టపరిహారం చెల్లించి గ్రామానికి నష్టంహారం చెల్లించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి సంవత్సరం వెనుక జలాలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు సోమశిల వెనుక జలాలతో సహజీవనం చేస్తున్న తమ గ్రామాలకు న్యాయం చేయాలని ముంపు ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

ఆర్టీసీ పెట్రోల్ బంక్‌లో నిధుల స్వాహాపై

# విచారణ ప్రారంభించిన అర్బన్ సీఐ

**రాజంపేట, సెప్టెంబర్21 ప్రభాతవార్త** రాజంపేట ఆర్టీసీ డిపో పరిధిలోని పెట్రోల్ బంక్ లో జరిగిన నిధుల స్వాహా పై అధికారుల పాత్ర ఏ మేరకు అన్న అంశంపై రాజంపేట అర్బన్ నాగార్జున విచారణ ప్రారంభించారు. నిధుల స్వాహా వ్యవహారంలో డిపో మేనేజర్ సహా ఆరు మందిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. వేటుపడిన 24 గంటల్లోనే విచారణకు శ్రీకారం చుట్టడం విశేషం. డిపో మేనేజర్ రమణయ్య తో పాటు మిగతా ఐదు మందిని కూడా విచారించారు. ఎవరి బాధ్యతలు ఏమిటి, ఎందుకు నిర్వహించలేకపోయారు, నిరక్ష్యంగా ఎందుకు వ్యవహరించారు ,ఇందుగల కారణాలను ప్రస్తావించారు. నెలల తరబడి నిధులు స్వాహా జరుగుతున్నా ఎందుకు తెలుసుకోలేకపోయారని వారిని ప్రశ్నించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎందుకు పట్టించుకోలేదని వారిని ప్రశ్నించారు. నిధులు దుర్వినియోగం జరిగిన తర్వాత కూడా ఓ అధికారి క్లీన్ చీట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఆ విషయం తమకు తెలియదని విచారణకు వెళ్లిన అధికారులు సీఐ కి వివరించారు. ఎప్పుడు విచారణకు పిలిచినా రావాల్సి ఉంటుందని సీఐ వారికి స్పష్టం చేశారు.

# డీలర్లకు ఈ పాస్ మిషన్లు పంపిణీ

**దువ్వూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 37 చౌక దుకాణపు డీలర్లకు కొత్తగా వచ్చిన ఈ పాస్ మిషిన్లను తహసిల్దార్ సంజీవరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సక్రమంగా ఈ పాస్ మిషన్ లు పనిచేయకపోవడంతో కొత్తగా వస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులకు అనుగుణంగా ఈ పాస్ మిషన్లు కొత్తగా అందించారని వీటి ద్వారా అక్టోబర్ 1వ తేదీన రేషన్ వినియోగదారులకు స్మార్ట్ కార్డు వినియోగించి రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఇందులో స్మార్ట్ కార్డును నమోదు చేసిన తర్వాత రేషన్ కార్డులో ఉన్న సభ్యుడు వేలిముద్ర వేసిన తర్వాత నిత్యావసర సరుకులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జాన్సన్, సిబ్బంది డీలర్లు పాల్గొన్నారు.

# ఫైనాన్సియర్ వేణుగోపాల్‌రెడ్డి దారుణ హత్య

- కిడ్నాప్ చేసిన రోజే హత్య చేసి కుందూనదిలో పడేసిన దుండగులు
- హైదరాబాదులో కిడ్నాపర్లను అదుపులోకి తీసుకున్న సమాచారం
- కన్నీరు మున్నీరుగా విలపించిన భార్య, కుటుంబ సభ్యులు
- చనిపోయింది నాన్న కాదమ్మ అంటూ తల్లిని ఓదార్చిన కుమార్తె





**ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:** కోట్ల రూపాయలు అప్పులు తీసుకున్నారు.. కట్టమంటే డబ్బు కట్టలేదు. తీసుకున్న అప్పుల బాండ్లు కోర్టులో దాఖలు చేసి డబ్బులు రాబట్టుకునే ప్రయత్నం చేసిన ఫైనాన్సియర్ వేణుగోపాల్‌రెడ్డిని అప్పులు తీసుకున్న వారు కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేసి కుందూ నదిలో పడేసిన సంఘటన ప్రొద్దుటూరులో కలకలం రేపింది. ప్రొద్దుటూరు పట్టణం బొల్లవరం మున్సిపల్ ప్లాట్‌లో నివాసముంటున్న వేణుగోపాల్‌రెడ్డికి భార్య ప్రమీల, కుమార్తె కుమారుడు ఉన్నారు. వీరి స్వగ్రామం బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం. కొన్నేళ్లుగా ప్రొద్దుటూరులో స్థిరపడి ఫైనాన్స్ వ్యాపారం చేసేవారు. చాలా మందికి అప్పులు ఇచ్చి తిరిగి వడ్డీలు రాబట్టుకునేవాడు. ఈ నేపథ్యంలో కొందరు బంధువులు కూడా ఇతని వద్ద అప్పులు తీసుకున్నారు. దాదాపు 10 నుంచి 15 మంది దాకా తీసుకున్న అప్పు డబ్బు కట్టలేదు. దీంతో అప్పు తీసుకున్న వారి వద్దకు తిరిగి విసిగిపోయిన వేణుగోపాల్‌రెడ్డి బాండ్లను కోర్టులో దాఖలు చేశారు. ప్రస్తుతం కోర్టులో కేసు తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఇటీవల కొందరు బంధువులు వేనుగోపాల్‌రెడ్డితో ఘర్షణ పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**ఇంటి సమీపంలో కిడ్నాప్..**

శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో వేణుగోపాల్‌రెడ్డి బొల్లవరంలోని మున్సిపల్ ప్లాట్‌లో ఉన్న ఇంటటి వద్దకు తన ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఆయన కళ్లలో కారం కొట్టి కారులో ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఎంతకీ ఇంటికి వేణుగోపాల్‌రెడ్డి రాకపోవడంతో ఆయన భార్య ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో వాచ్‌మెన్ రోడ్డుపైకి వెళ్లి చూడాలని చెప్పడంతో వాచ్‌మెన్ బొల్లవరం మున్సిపల్ ప్లాట్ల ఆర్చీ వద్దకు వచ్చాడు. అప్పటికే వేణుగోపాల్‌రెడ్డి ద్విచక్ర వాహం పడిపోయి ఉండడం, ఆయన చెప్పులు అక్కడే ఉండడం కారం పొడి ద్విచక్రవాహనంపై పడి ఉండడంపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అర్ధరాత్రి 2 గంటల వరకు పోలీసులు వేణుగోపాల్‌రెడ్డి కోసం గాలించినా ప్రయోజనం లేకపోయింది. రూరల్ ఎస్సై అరుణ్‌రెడ్డి, సీఐ నాగభూషణం బొల్లవరం రోడ్డులో ఉన్న సీసీ పుటేజీలను పరిశీలించారు. కిడ్నాపర్లు ఎటువైపు తీసుకెళ్లారన్న విషయంపై రింగురోడ్డులో పలు ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలు తనిఖీ చేశారు. అయితే ఎలాంటి ఆనవాళ్లు కనిపించలేదు.

**ఆదివారం హైదరాబాదులో నిందితులను అదుపులోకి ?**

అయితే వేణుగోపాల్‌రెడ్డి కిడ్నాప్‌కు సంబంధించి పలు పోలీసు బృందాలు గాలింపు చర్యలో భాగంగా వేణుగోపాల్‌రెడ్డి భార్య ఆరోపించినట్లు కిడ్నాప్ చేసింది. భార్యత చెప్పిన కొంత మంది అనుమానితులను పోలలీసులు హైదరాబాదులో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారిచ్చిన సమాచారం మేరకు ఆదివారం రూరల్ ఎస్సై అరుణ్‌రెడ్డి, ఫైర్ సిబ్బందితో కలిసి ప్రొద్దుటూరు మండలం కామనూరు వద్ద కుందూనదిలో బోటులో వెళ్లి గాలించారు. నిందితులు మృతదేహాన్ని కుందూ నదిలో పడేసి ఉంటారని చెప్పి ఉండడంతోనే పోలీసులు గాలించినట్లు తెలుస్తోంది. అయితే కామనూరు కుందూ వద్ద నీటి ప్రవాహం ఉదృతంగా ఉండడంతో మృతదేహం చాపాడు మండలం కుందూ నది వద్ద ఆదివారం సాయంత్రం దాదాపు 4 గంటల సమయంలో కనుగొన్నారు. మృతదేహాన్ని బయటకు తీసి అది ఫైనాన్సియర్ వేణుగోపాల్‌రెడ్డిదేనని నిర్ధారించుకున్నారు.

**ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి మృతదేహం తరలింపు**

ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి వేణుగోపాల్‌రెడ్డి మృతదేహాన్ని ఆదివారం సాయంత్రం తీసుకొచ్చారు. మృతదేహాన్ని చూసిన వేణుగోపాల్‌రెడ్డి భార్య బంధువులు రోదించడం చూసి చూపర్లు సైతం కన్నీరు పెట్టుకున్నారు. అయితే వేణుగోపాల్‌రెడ్డి కుమార్తె తండ్రి చనిపోయాడు అన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోయింది. తన తండ్రి చనిపోలేదని రోధిస్తున్న తల్లిని ఓదార్చింది. ఎంత మంది చెప్పినా వేణుగోపాల్‌రెడ్డి కుమార్తె తన తండ్రి చనిపోలేదంటూ వాదించింది.

**అప్పులు తీసుకున్న వారు స్కెచ్ వేసి చేశారా..**

వేణుగోపాల్‌రెడ్డి దగ్గర కోట్ల రూపాయలు అప్పులు తీసుకున్న వారు కలిసి స్కెచ్ వేసి వేణుగోపాల్‌రెడ్డిని హత్య చేశారన్న కుటుంబ సభ్యుల ఆరోపణలపై పోలీసులు విచారణ చేయాల్సి ఉంది. కోర్టులో వేసిన కేసులు చివరి దశకు రావడం వేణుగోపాల్‌రెడ్డి వద్ద అప్పులు తతీసుకున్న వారి బంధువులు, బయట వ్యక్తులు అందరూ కలిసి పక్కా ప్రణాళికతో వేణుగోపాల్‌రెడ్డిని హత్య చేస్తే ఇక మనకు డబ్బులు కట్టే బెడద ఉండదన్న ఆలోచనతో ఇంత దురాగతానికి పాల్పడి ఉంటారని కుటుంబ సభ్యులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. మరి వేణుగోపాల్‌రెడ్డికి ఎంత మంది డబ్బులు బాకీ ఉన్నారు. కోర్టులో ఎంత మంది బాండ్లు కేసులో ఉన్నాయి, ప్రస్తుతం పోలీసులు ఎంత మందిపై కేసు నమోదు చేస్తారు అన్నది వేచి చూడాల్సిందే. ప్రస్తుతం వేణుగోపాల్‌రెడ్డి కనిపించలేదని కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పుడు హత్య కేసుగా నమోదు చేయనున్నారు.

# భయపెడుతున్న...భౌ...భౌ..లు

గ్రామ సింహాలతో హడలిపోతున్న ప్రజలు... పిల్లలపై తిరగబడుతున్న కుక్కలు

**రామసముద్రం, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** రామసముద్రం బస్టాండు, పురవీధుల్లో ఎక్కడ చూసినా జనసంచారం గల ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులు వీధుల్లో తిరుగుతున్న కుక్కలపై ఎలాంటిచర్యలు చేపట్టలేకపోతున్నారు. రాత్రింభవళ్ళు యదేచ్ఛగా వీధి కుక్కలు హల్‌చల్ చేస్తుండడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పాదచారులపై శునకాలు విరుచుకుపడుతున్నాయి. చిన్నపిల్లలు స్కూల్‌నుంచి ఇంటికి వస్తుంటే పిల్లలను కరవడానికి వస్తున్నాయి. వీటి నుంచి రక్షించుకునే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలా బస్టాండు అవరణంలో అనేక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రజలు కుక్కకాటుకు గురై కొందరు నిమ్నకుండిపోతున్నా, మరికొందరు జంకుతున్నారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా వీధి, వీధిన, సందు సందులోనూ గుంపులు గుంపులుగా శునకాలు ఉన్నాయి. ముఖ్యంగా స్థానిక బస్టాండు, చెంబకూరు రోడ్డు, బస్టాండు, జనసంచారం తిరిగే ప్రదేశాలు, రోడ్లయందు అధికంగా ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గుంపులు గుంపులుగా తిరుగుతున్న శునకాలు

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న చమర్తి

ఇన్చార్జికి ఘన స్వాగతం పలికిన నాయకులు

**సిద్ధవటం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త** సిద్ధవటం మండలం పొన్నాలు కొత్తపల్లి గ్రామపంచాయతీలో గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లిని తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గంగమ్మ తల్లి ఆశీస్సులు మరియు ఆరోగ్య ఆశీస్సులు ఉండాలని పాడిపంటలు బాగా పండాలని గంగమ్మ తల్లిని ప్రార్థించినారు. బాధ్యతలు స్వీకరించి మొదటిసారి వస్తున్న సందర్భంగా నిత్య పూజ స్వామి ముఖ ద్వారం వద్ద ఘన స్వాగతం పలికిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతరం వారి వెంట కాన్వాయిగా కొత్తపల్లి గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు నాయకులు పెద్ద ఎత్తున గజమాలతో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ స్థానిక నాయకులు నా దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారని మాచుపల్లి, ఖాదర్ బంగ్లా బ్రిడ్జి సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు , అద్దె పల్లె ప్రతాప్ రాజు, నాగూర్ వీరభద్రుడు, ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యులు ముద్దు కిష్టారెడ్డి , రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్, గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, సిద్ధవటం ఎంపీపీ ప్రతినిధి , చంద్ర, రాజంపేట టిడిపి నాయకుడు మనీ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పెద్దపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్, జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, సుబ్బారెడ్డి, టక్కోలి శంకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, బీసీ నాయకులు పాలకొండయ్య యాదవ్, సిద్దయ్య, రమణ యాదవ్, యువ నాయకులు, రాజగోపాల్ యాదవ్, మామిడి రమణారెడ్డి, వీరనాల రామచంద్ర, మురళి, హరి ప్రసాద్, పుత్త విజయ్ , శేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# దసరా ఉత్సవాలను జయప్రదం చేయాలి

శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం దసరా ఉత్సవాల పుస్తకాల ఆవిష్కరణ

శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం అధ్యక్షులు దేవతి సురేంద్ర

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :** బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో ఈనెల 22వ తారీకు సోమవారం నుండి అక్టోబర్ మూడో తారీకు వరకు దసరా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం కమిటీ ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వడ్లపూడి నాగభూషణం, తిరివీధి లక్ష్మణరావు, ఓబుల శెట్టి చిన్న సుబ్బరాయుడు, జాయింట్ సెక్రెటరీ చిప్పగిరి ఆంజనేయులు, దేవతి వెంకట సుధాకర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పత్తి సాయి పవన్, ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, ఇమ్మడిశెట్టి హరి మనోజ్, సెక్రెటరీ గూడూరు తరుణ్, నవీన్ సముద్రాల, అడ్వైజర్ కొప్పరపు తరుణ్, జాయింట్ సెక్రటరీ మిట్ట సాయికుమార్, ఛీదల్ల జగదీష్, ట్రెజరర్ ఓరుగంటి సాహసమిత్ర, కొప్పరపు గురు అంకిత్, జాయింట్ ట్రెజరర్ సముద్రాల సుబ్బారావు, మిట్టా సతీష్ కుమార్, పలువురు యువజన కమిటీ సభ్యులు తెలిపారు,ఈ సందర్భంగా ఆదివారం స్థానిక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో నేటి నుండి మూడో తారీకు వరకు దసరా ఉత్సవాలను గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త తరహాలో స్వామివారి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తాదులందరూ పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని దసరా ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు. దసరా మహోత్సవం ఉత్సవాలలో ప్రజలందరూ స్వామివారిని దర్శించుకునేందుకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వామి వారు ఉత్సవాలలో విరి వీరిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు తెలిపారు. ఉభయదారులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందజేస్తారన్నారు. ఉత్సవాలకు ఆలయ ప్రాంగణంలో చేపట్టిన చలువ పందిర్లు విద్యుత్ దీపాలు పలువురుని ఆ కట్టుకునే విధంగా నిలిచాయి. కార్యక్రమంలో మదల్ల పల్లె సత్యం, శ్రీనివాసులు, సొల్లేటి సుబ్బరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వంతెన నిర్మాణ పనులు

**సుండుపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలో పేదినేనికాలువ గ్రామపంచాయతీ చెరకువాండ్ల పల్లి సమీపంలో ఉన్న అయ్యవారు చెరువు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు తాకిడి ఉదృతం ఎక్కువై తెగిపోవడంతో పింఛ కు వెళ్ళే ప్రధాన రహదారిపై కొట్టుకుపోయిన వంతెన వద్ద జేసీబీలు కోకలైన్ల సహాయంతో నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ తెలియజేశారు. యుధ ప్రాతిపదికన కోట్టుకపోయిన వంతెన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజా రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం ద్వారా వంతెన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ !!బి జె ఇ కుమార్ స్వామి, తెలుగుదేశం సీనియర్ నాయకుడు శివకుమార్ నాయుడు ప్రజలు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

రాజంపేట, సెప్టెంబర్21 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన్న సేవా పక్షోత్స వాల లో భాగంగా ఆదివారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంను రాష్ట్ర దళిత మోర్చా కార్యార్య సభ్యులు మృగరాజు రమణయ్య ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో దాదాపు 35 మంది బిజెపి కార్యకర్తలు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు పోతుగుంట నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, రాజంపేట పట్టణ అధ్యక్షులు వివి రమణ, సేవా పక్షోత్స వాల కన్వీనర్ ఆదినారాయణ, మైనార్టీ రాష్ట్ర నాయకులు షబ్బీర్,జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్, సునీత వర్మ, జిల్లా కార్యదర్శి నరేంద్ర, పెనగలూరు మండల అధ్యక్షులు రెడ్డి కృష్ణ రాయల్, రాజంపేట ప్రధాన కార్యదర్శి పి.వి. రమణ, ఎన్ గిరీష్, ఉపాధ్యక్షులు ఎస్వీ రమణారెడ్డి, శివ, పెంచలయ్య, నందలూరు, సుండుపల్లి మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేస్తున్న పోతుకుంట జగదీష్

## వర్షానికి నీటి కుంటలుగా మారిన జగనన్న హౌసింగ్ కాలనీ

పెద్దమండెం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

గత ఐదు సంవత్సరాల వైసిపి కాలంలో పెద్దమండెంకు సుమారు 150 కి పైగా కాలనీలో మంజూరయ్యాయి అప్పటిలో ఆ స్థలం కాలనీ ఇండ్లకు పనికి రాదని లబ్ధిదారులు ప్రజలు చెప్పినా వినకుండా స్వలా భం కోసం అక్కడే హౌసింగ్ కాలనీకి మద్దతు పలికారు. ఆ భూమి సవట నేల కావడంతో అక్కడ పునాదులు నిలబడవని తెలిసిన అక్కడే ఇండ్ల ఏర్పాటుకు సన్నాహాలు చేశారు ఆ స్థలాన్ని పూర్తిస్థాయిలో చదును చేయడానికి సుమారు 30 లక్షల వరకు ప్రభుత్వంఖర్చు పెట్టడం జరిగింది. అయితే చేసేది లేక అక్కడే లబ్ధిదారులకు స్థలాలను కేటాయించారు అందులో కొంతమంది పునాదులు వేసి గోడల వరకు పూర్తి చేశారు. అయినా ప్రయోజనం లేదని తెలిసి గోడల వరకే నిర్మించి నిలుపుదల చేశారు కొద్ది పాటి వర్షం పడిన అక్కడ నీరు కుంటలుగా ఏర్పడి నిల్వ ఉండడంతో రాకపోకలకు పనుల నిర్వహణకు సాధ్యం కాలేదని లబ్ధిదారు కాలనీ ఇండ్లను నిలుపుదల చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న కాలనీ ఇండ్లకు అదనపు ఖర్చును పెంచి 50 నుండి 70 వేల వరకు ప్రోత్సాహాన్ని కల్పించిన పూర్తి చేయడానికి లబ్ధిదారులు సాహసించలేదు అక్కడ ఎంత ఖర్చు చేసినా ప్రయోజనం లేదని జీవనానికి సరైన స్థలం కాదని నిలిపివేశారు. దీంతో లబ్ధిదారులు గత వైసిపి ప్రభుత్వం కాలనీ ఇండ్లను కేటాయించి ప్రయోజనం లేదని వాపోతున్నారు. వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం సరైన స్థలాన్ని చూపి కాలనీ ఇండ్లు కాలనీ ఇండ్లు మంజూరు కు కృషి చేయాలనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.



## ఉచిత వైద్య శిబిరం విజయవంతం..

వేంపల్లి: సెప్టెంబర్ 21 (ప్రభాత వార్త):

వేంపల్లి మానవత సంస్థ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డా. కె. పవన్ కుమార్ రెడ్డి (ఎంబిబిఎస్, డి ఎన్ బి ఆర్థో, ఎఫ్.ఐ.జె.ఆర్ – సన్ షైన్ హాస్పిటల్) రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు కీళ్ళు, ఎముకలు, నరముల సంబంధిత చికిత్స అందించారు. కంటి వైద్య విభాగంలో, శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, మధురై (తిరుపతి శాఖ) వైద్య బృందం మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించింది. ఈ శిబిరంలో మానవత సంస్థ చైర్మన్ !! అధ్యక్షులు శ్రీ బి. చక్రపాణి రెడ్డి కూడా స్వయంగా కంటి పరీక్ష చేయించుకున్నారు. ఆపరేషన్ కోసం ఎంపికైన రోగులను అదే రోజు తిరుపతి ఆసుపత్రికి తరలించి, మరుసటి రోజు ఆపరేషన్ అనంతరం వేమపల్లిలో వదిలి వేసే ప్రత్యేక సౌకర్యం కల్పించడం ఈ శిబిరం యొక్క ప్రత్యేకతగా నిలిచింది. ఈ రెండు శిబిరాల ద్వారా వందలాది మంది ప్రజలు లబ్ధి పొందారు. ప్రజల ఆరోగ్య సేవలలో వైద్యులు, మీడియా మిత్రులు, వాలంటీర్లతో పాటు మానవత సంస్థ సభ్యులు కూడా చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మానవత సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ,ఈ శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ విజయవంతమైన శిబిరాలకు మార్గనిర్దేశనం చేసి, సమన్వయం చేసిన మానవత సంస్థ చైర్మన్ శ్రీ బి. చక్రపాణి రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రైతులు పై ఎరువుల భారం

వేంపల్లి:సెప్టెంబర్ 21:(ప్రభాత వార్త)

మళ్ళి రైతులపై ఎరువుల భారం కూటమి ప్రభుత్వము మోపింది అని వైయస్సార్సీపి కడప జిల్లా రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మస్తాన్ రెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువులు బస్తా 50/ పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెక్కినట్ట ఉందదిని గత నెలలో265 రూపాయల వరకు పెంచిందిని. రాష్ట్రంలో రబీ సీజన్ మొదలైన వర్షాలు పడుతుంటే పంట సమయానికి రైతులపై మళ్లీ ఎరువులు రేట్లు పెంచడం దారుణమని. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పైన కపట ప్రేమ చూపిస్తుందని. ఒక్క ఒక పక్కన పండించిన పంటలు ఉల్లి. టమోటా. అరిటి గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడిపోతుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు మళ్లీ రైతులపై భారం మోపడం దారుణమని శిలీకిసాన్ డబ్బుల కోసం ప్రధాన మంత్రి ఇలా ప్రతి సారీ ప్రతి సంవత్సరం ఎరువులు పెంచుకుంటూ పోతూంటే దారుణమని రైతులు వాపోతున్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారుని. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భాగంగా బిజెపి కూడా ఉన్నది కదా కావున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.కేంద్ర రసాయన శాఖ మంత్రులుతో మాట్లాడి ఎరువుల రేట్లు తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని రైతుల తరపున వైఎస్ఆర్సీపీ కోరుతుంది.

## మానవత సేవ నీరతి గొప్పది

పులివెందుల సెప్టెంబరు 21, ప్రభాత వార్త :

పులివెందుల మానవత సంస్థ చేస్తున్న సేవానీరతి గొప్పదని లింగాల ఎంఈఓ రామకృష్ణ య్యా అన్నారు. పులివెందుల పులివెందుల గీతా మందిరము లో మానవతా ప్రెసిడెంట్ జి చంద్ర శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశా నికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ ఎంతోమంది మానవతా సంస్థ లో సభ్యులుగా చేరి స్వచ్చందంగా సేవా కార్యక్రమా లను కొనసాగిస్తుండడం గొప్ప విషయం అన్నారు. మరో అతిధి బాబు రెడ్డి హెచ్ఎం అగుడూరు మాట్లాడుతూ మానవతా సంస్థ లో చేరడమే గొప్ప అర్హతగా అభివర్ణించారు. సంస్థ పూర్వపరాలు సేవా కార్యక్రమాలను సవివరంగా తెలియజేశారు. మానవతా చైర్మన్ డి వి కొండారెడ్డి, ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సంస్థ కార్యకలాపాలను సభ్యత్వ నమోదు తదితర అంశాలను సవివరంగా వివరించారు. మానవతా కార్యకలాపాలకు సభ్యులు మరింత సహాయ సహకారాలు అందివ్వాలని ఎస్వీ ఎస్ ఆర్ అధినేత సా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు తమ ప్రసంగంలో సేవా గుణము, సేవా తత్పరత ప్రతి మనిషి కలిగి ఉండాలని కోరారు. ఆ గుణాలు కలిగిన వారే సంస్థలో చేరి సేవలందిస్తున్నారని చెప్పారు. మానవ తా సంస్థ కోశాధికారి బండి హరిచంద్ర రెడ్డి ఈ నెలలో సంస్థ చేపట్టిన కార్యక్రమాలను తదుపరి చేపట్టవలసిన కార్యక్రమాలను విపులంగా సభ్యులకు తెలియజేశారు. రిటైర్డ్ ఏఎస్ డబ్ల్యు ఓ శ్రీ గురు ప్రసాద్ సభ్యులకు అల్పాహారమును ఏర్పాటు చేశారు. మానవతా కార్యవర్గ సభ్యులు చాలామంది ఈ సమావేశంలో ప్రసంగించి సంస్థ పురోగతికి పలు సూచనలు తెలియజేయడం జరిగింది.



## వీఆర్ఏల అన్నమయ్య జిల్లా నూతన కమిటీ ఎన్నిక

రాజంపేట, సెప్టెంబర్21 ప్రభాతవార్త

ఏపీ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్( వీఆర్ఏ) గ్రామ సేవకుల సంఘం, అన్నమయ్య జిల్లా నూతన జిల్లాకమిటీని రాజంపేట ఎన్జీవో హోంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, సంఘం రాష్ట్ర అధ్యక్షులు, షేక్ బందంగి సాహెబ్ ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులుగా మోడీ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, కొరముట్ల సుధాకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా, ఏ తిరుపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా, పి నర్సింలు, ఉపాధ్యక్షులుగా, ఈ. మధుబాబు, కనుపర్తి మణి, ఎం రామచంద్రయ్య షేక్ ఖాదరవల్లి కే రమణయ్య, బి రత్నమ్మ ఎన్ లావణ్య సహాయ కార్యదర్శులుగా ఎన్. నర్సింలు, ఎం కోటేశ్వరరావు బి హరీష్ ఎన్ నరసయ్య, కోశాధికారిగా, లక్ష్మీకర్, కమిటీ సభ్యులుగా, ఎం.పీరయ్య, ఏ శ్రీను, బి సుబ్రహ్మణ్యం ఎన్ రవికుమార్ ఎన్ శ్రీనివాసులు ఈ సుబ్రహ్మణ్యం పంది కల శేఖర్ ఈ బలరాం సురేంద్ర ,మల్లి, నర్సింలు ,పి గిరిజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన వీఆర్ఏల జిల్లా కమిటీ సభ్యులు

# పాత యజమాన్యంతో విద్యార్థులకు తీవ్ర నష్టాలు

మదనపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మదనపల్లె మండలం, రామాచార్లపల్లి పంచాయతీలోని గంగన్నగారిపల్లి వద్ద ఉన్న శ్రీకృష్ణ చైతన్య పార్మసి కళాశాల పాత యాజమాన్యం సభ్యులు చట్ట వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారని లీగల్ అడ్వైజర్ కృష్ణ రెడ్డి, ప్రస్తుత యాజమాన్యం సభ్యులైన శశివర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక శ్రీకృష్ణ చైతన్య ఫార్మసి కళాశాల నందు వారి ఆగడాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్థానిక గ్రామ ప్రజలు, న్యాయవాదులు, విద్యార్థులు, పాత్రి కేయులకు వివరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రస్తుత యజమాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ 2003లో వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేసి 2004లో శ్రీకృష్ణ చైతన్య పార్మసి కాలేజ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో తమతో పాటు తన బంధువులైన గోపాల్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి లు సభ్యులుగా ఉండేవారని తెలిపారు. అయితే తాను ఉద్యోగ రీత్యా వివిధ ప్రదేశాలలో పని చేస్తుండడంతో కళాశాలను వారి అధీనంలోకి తీసుకొని ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. దీంతో బోర్డు మీటింగ్ ఏర్పాటు చేసి వారిని సొసైటీ నుంచి తొలగిస్తున్నట్లు సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. అయితే 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలో రావడంతో వారు రాజకీయ నాయకుల అండదండలతో అనధికారికంగా, చట్ట వ్యతిరేకంగా తమను కళాశాలలోనికి రానివ్వకుండా కళాశాలను ఆక్రమించుకుని రూ. 60 కోట్ల మేర దోపిడీకి పాల్పడ్డారన్నారు. తదనంతరం కూటమి ప్రభుత్వం రాగానే తమ వద్ద ఉన్న ఆధారాలతో అధికారులను, కోర్టును , ప్రభుత్వాన్ని ఆశ్రయించి కోర్టు తీర్పు మేరకు ప్రస్తుతం శ్యామలమ్మ ప్రెసిడెంట్ గా కృష్ణారెడ్డి లీగల్ అడ్వైజర్ గా, శశివర్ధన్ రెడ్డి కరస్పాండెంట్ గా, గోవర్ధన్ రెడ్డి కోశాధికారిగా కళాశాలను తమ అధీనంలోకి తీసుకుని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో పాత మేనేజ్మెంట్ కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రహించి జాగ్రత్త పడాలన్నారు. అయిన గత ప్రభుత్వంలోని అధికారులు, రాజకీయ పలుకుబడితో, డబ్బు అహంకారంతో పాత యాజమాన్యం సభ్యులు, అసత్య ఆరోపణలు చేస్తూ ఇప్పటికి తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దీనికి తోడు విద్యార్థుల సర్టిఫికెట్లను దొంగలించి వాటితో వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. సర్టిఫికేట్స్ అవసరమైన విద్యార్థుల నుంచి ముక్కు పిండి వేలల్లో డబ్బులు వసూలు చేస్తూ దోచుకుంటున్నారన్నారు. దీనివల్ల కొంతమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాము ఇదివరకే అప్పటి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లమన్నారు. ఆయన సూచనల మేరకు ఆర్బిటరేషన్ కు దరఖాస్తు చేశామన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి పాత మేనేజ్మెంట్ ఆగడాల నుంచి విద్యార్థులకు, కాలేజీకి రక్షణ కల్పించాలని కోరారు. అదేవిధంగా కళాశాలలో కొత్త మేనేజ్మెంట్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని, అర్హులైన పేద విద్యార్థులకు నర్సింగ్, బి ఫార్మసీ లో ఉచిత సీట్లు కల్పిస్తామని స్పష్టం చేశారు. చట్ట బద్ధంగా కళాశాలపై తమకు సర్వహక్కులు ఉన్నాయని, మా కళాశాలలో చేరి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు.



## 14 మద్యం బాటిళ్లు స్వాధీనం

దువ్వూరు, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో మహబూబ్ బాషా అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తుండగా అతని వద్ద నుండి 14 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. మహబూబ్ బాషా బజ్జీల బండి నడుపుకుంటూ అక్కడే మద్యం సీసాలు అమ్ముతున్నాడని సమాచారం రావడంతో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ట్రస్ట్ ఆద్వర్యంలో సరుకులు పంపిణీ

సిద్ధవటం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని మాధవరం1 గ్రామ పంచాయతీకి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో కడప నగరానికి చెందిన సమేరిటన్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల ల్లోని అర్హులైన మూడు నిరుపేద కుటుంబాలకు ఒక నెల రోజులకు సరిపడ దాదాపు మూడు వేల రూపాయల విలువగల (బియ్యం, ఉప్పు,పప్పు, నూనె, కూరగాయలు) లాంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ముందుగా మాధవరం1 గ్రామంలోని పక్షవాతంతో బాధపడుతున్న సగినాల చిన్నక్క, మరొకరు 20 సంవత్సరాలుగా మంచంలోనే ఉంటున్న రామక్రిష్ణాపురం గ్రామానికి చెందిన ఇప్పత్తి సుబ్బమ్మ, మరొక వ్యక్తి ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మల్లేష్‌కు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేయడమే కాకుండా వారి పరిస్థితిని చూసి వారి మందులకు, ప్యాంపర్స్ కు కూడా ఒకటి రెండు రోజుల్లో సహాయం అందిస్తామని సమేరిటన్ చైర్మన్ భరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం అందించిన సమేరిటన్ సంస్థకు ధన్యవాదాలు చెపుతూ మరెన్నో సేవా కార్యక్రమాలు ఆ సంస్థ ఆద్వర్యంలో నిర్వహించాలని కొరారు. ఈ కార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ అవ్వారు రవిశంకర్, పుత్తా శ్రీనివాసులు, పుత్తా సుధీర్ రాయల్, సామల చెంగయ్య, జానపాటి సుబ్బరాయుడు, శామ్, టి.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి కాళికామాత నవరాత్రి ఉత్సవాలు

దువ్వూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న కాళికామాత, నాగేంద్ర స్వాముల వారి పుట్ట దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు 22వ తేదీ సోమవారం నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రతీ రోజు సర్వ దేవతా పూజలు, హోమములు జరుగునన్నారు. అలాగే గణపతి పూజ, దీక్ష బంధనం, మండల నవగ్రహ, పంచ బ్రహ్మ, వాస్తు యోగిని, కలశ స్థాపనలు, ప్రాణ ప్రతిష్ట, అభిషేకాలుఅభిషేకాలు కుంకుమార్చన, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు 11 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు పూజలు జరుగుతున్నాయని భక్తులు అందరూ పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

## గుంతలు పడ్డ రోడ్డును బాగు చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు

పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 21ప్రభాతవార్త:

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర , మైదుకూరు రోడ్డు అంబేద్కర్ సర్కిల్ నుండి ఇరువైపు రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. మెయిన్ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడి దారుణంగా కొట్టుకుపోయిన పరిస్థితి ఈ దుస్థితిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ప్రజలు నిత్యం క్రిందపడి లేచి దెబ్బలు తగిలించుకుంటున్నారని మోటర్ సైకిల్ వారు , ఫోర్ వీలర్ కార్లు రోడ్లపై పోలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఇంత జరుగుతున్న రోడ్ల పరిస్థితి బాగుచేసే నాయకులు గానీ అధికారులు కానీ లేరు దీనిపైన తీవ్రంగా స్పందించాలని రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ గారికి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తరఫున ఫిర్యాదు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింటసెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## సగిలేరు ఒడ్డున వ్యవసాయ బోర్లు

పోరుమామిళ్ల రూరల్ సెప్టెంబర్ 21ప్రభాతవార్త:

మండలంలోని రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గుర్రప్ప స్వామి దేవస్థానం దగ్గర సగిలేరు ఒడ్డున రైతులు భారీగా వ్యవసాయ బోర్లు వేశారు. నిబంధనలను ఉల్లంఘించి ఈ బోర్లకు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లను బిగించారు. దీంతో దేవస్థానానికి వచ్చిన భక్తులు. మరియు పశువుల కాపరులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వివరాల లో కి వెళితే పోరుమామిళ్ల మండలం. రంగసముద్రం పంచాయతీ పరిధిలోని రైతులు గురప్ప స్వామి దేవస్థానం సమీపములో ఉన్న సగిలేరు ఒడ్డున భారీగా వ్యవసాయ బోర్లు వేశారు. ఈ బోర్లకు గతంలో పనిచేసిన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్తు సౌకర్యం కల్పించారు. రైతు పొలానికి విద్యుత్ సౌకర్యం కావాలంటే మొదటిగా రైతుకు సంబంధించిన భూమి పాసుపుస్తకాలు. ఆధార్ కార్డు తదితర పత్రాల తో ఆన్లైన్ ద్వారా చేసుకోవలసి ఉంది. అనంతరం పరిశీలించిన తరువాత విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించేందుకు ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేస్తారు. అలా కాకుండా గతంలో పోరుమామిళ్ల విద్యుత్ శాఖ లో పనిచేసిన అధికారులు రైతులతో కుమ్మక్కై ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గురప్ప స్వామి దేవస్థానం సమీపములో సగిలేరు ఒడ్డున భారీగా వేసిన వ్యవసాయ బోర్ల కు ట్రాన్స్ఫర్మర్లు బిగించి విద్యుత్తు సౌకర్యాలు కల్పించారు. దేవస్థానంలో లోని మైదానంలో విద్యుత్ వైర్లు అందేలా ఉండడంతో భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏటి ఒడ్డున భారీ సంఖ్యలో వ్యవసాయ బోర్లు. విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లు బిగిస్తే ఇంతవరకు వాటిపై జిల్లా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ విషయమై విద్యుత్ ఏఇఇ మహేష్‌ను వివరణ కోరగా గతంలో సగిలేరు ఒడ్డున ట్రాన్స్ ఫార్మర్లకు అనుమతి లేదని గతంలో పనిచేసిన అధికారులు బిగించారని, తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బద్వేల్ దివ్యాంగులా పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక

బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోనీ భారత కమ్యునిస్టు పార్టీ కార్యాలయం నందు ఆదివారం జరిగిన దివ్యాంగుల పోరాట సమితి సమావేశంకు చింతకుంట రఫీ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ఓబులేసు ఆధ్వర్యంలో దివ్యాంగుల పోరాట సమితి బద్వేలు పట్టణ కమిటీని ఎన్నుకోవడం,ఈ సంఘం గౌరవ సలహాదారులుగా పెద్దుల్లపల్లి బాలు (సిపిఐ పట్టణ కార్యదర్శి )మరియు గౌరవ ఆహ్వానీతులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ,సంఘం గౌవరవ ఆహ్వానితులు జి.మురళి,డిపిస్ పట్టణ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, ప్రధాన కార్యదర్శి చింతకుంట రఫీ,ఉపాధ్యక్షులు, జి ఖాదర్ బాషా,సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్లా, సహాయ కార్యదర్శి ముత్యాల రమణయ్య, బి..మునీంద్రా , జాయింట్ కార్యదర్శి బి ప్రసన్నకుమార్, కోశాధికారి కడప చిన్న మోలాలి, దివ్యాంగా మహిళా కన్వీనర్ నాగమణి ,సభ్యులు గుర్రయ్య, ఏం.నరసింహులు. చంద్ర, ప్రభాకర్. షేక్ వలీ .ఓబయ్య, ప్రసాదరెడ్డి.డి,. చెన్నయ్య,లక్ష్మీదేవి,ప్రసాద్, దేవసహాయం తదితరులను ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా సభ్యులందరూ రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు కు దన్యవాదాలు తెలిపారు.



## స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శక సంక్షేమం

టిడిపి ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు

రాజంపేట, సెప్టెంబర్21 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి సంక్షేమ ప్రభుత్వ బాధ్యత అని, అందుకే రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చి ప్రభుత్వం ప్రజాసేవలో స్మార్ట్ గా ఆలోచిస్తుందని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. ఆదివారం నూనె వారిపల్లి లో రేషన్ దుకాణం వద్ద ప్రజలకు స్మార్ట్ కార్డు అందజేశారు. ప్రభుత్వం ప్రతి వ్యవస్థను సరైన దిశలో నడిపిస్తోందని, త్వరలో రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట మండల రెవెన్యూ అధికారి పీర్ మున్ని, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం, పార్టీ నాయకులు టి. సంజీవరావు, దొంతం శివప్రసాద్,టి. లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య ఆచారి, తెలుగు మహిళ పార్లమెంటు ఉపాధ్యక్షురాలు వాణి తదితరులు పాల్గొన్నారు.



స్మార్ట్ కార్డు అందజేస్తున్న జగన్మోహన్ రాజు

## నిరుద్యోగ యువతకు శిక్షణ తరగతులు



బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ కడప వారి అద్వర్యం లో అట్లూరు మండలం అగ్రహారం గ్రామంలో చుట్టూ పక్కల గ్రామాల నిరుద్యోగ యువతకు 6 రోజుల పాటు వ్యవస్థపాక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం ఆదివారంతో ముగిసింది.ఈ కార్యక్రమం లో 34 మంది ట్రైనీస్ 6 రోజుల పాటు పాల్గొని వివిధ రకాల అంశాల పై ట్రైనింగ్ తీసుకున్నారు చివరి రోజు వారికీ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు రామకృష్ణ రెడ్డి, నాగసుబ్బా రెడ్డి, సీయప్పల్ సిద్ధారెడ్డి, నాగ లక్ష్మి, ట్రైనింగ్ కాలేజీ ఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## ఘనగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డు ఎన్హెచ్ 67 తుడుమల్లే వీరలక్ష్మి రెసారెంట్ నందు ఆదివారం దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బిజెపి బద్వేల్ పట్టణ కమిటీ శాఖ వారి ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాల వేసే ఘనంగా జయంతి వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తిప్పలూరు సుబ్బారెడ్డి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేవైఎం కార్యనిర్వాహక మెంబెర్ కొలిశెట్టి పవన్ కుమార్, బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్,ఉపాధ్యక్షురాలు తుడుమెళ్ళ వీరలక్ష్మి,, ఉపాధ్యక్షుడు మద్దిశెట్టి ప్రసాద్ రాయల్, ప్రధాన కార్యదర్శి ముఖం శ్రీనివాస్, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంక సుబ్బరాయుడు,బిజెపి సీనియర్ కార్యకర్త కుప్పాల నరసింహులు తోపాటు పలువురు పాల్గొని వారు మాట్లాడుతూ దేశం కోసం నిస్వార్థంగా సేవ చేసిన మహనీయుడు, మానవతావాది పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ అన్నారు, దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పురస్కరించుకొని వారి సేవలను కొనియాడుతూ నేటి యువత ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని వారు అడుగుజాడల్లో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 10వ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి

రామసముద్రం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రామసముద్రం మండలంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ, కురవ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మట్లవారిపల్లి గ్రామంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు సిఎస్ఆర్ కళ్యాణ మండపం, కనకదుర్గ వారధి దగ్గర, గుంటూరు హైవే, తాడేపల్లి, విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ, కురుమ, కురవ సంఘం 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ వార్షికోత్సవ మహోత్సవముకు దేశంలోని అన్ని రాష్ట్రాల ఓబిసి కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, శాసనమండలి సభ్యులు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని,కావున మండలంలోని కురుబ, కురుమ, కురవ సంఘం అన్ని రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని 10వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే కురుబ సంఘం అభివృద్ధిపై కార్యక్రమాలు, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కురబల వాటాపై పెద్దలు చర్చిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపిపార్టీ రాష్ట్ర బీసీ జనరల్ సెక్రెటరీ గెవన్న,దొరబాబు,విజయ్, చాపలు చెంగప్ప, రెడ్డప్ప, జగదీష్, కురబ కులస్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పెద్దలకు ప్రత్యేక పూజలు.

చిట్వేలి, సెప్టెంబర్ 21,ప్రభాతవార్త :

భాద్రపద మాసంలో వచ్చే అమావాస్యకు మహాలయ అమావాస్య అని పేరు. అట్టి రోజున పితృదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం పరిపాటి. ఈ క్రమంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో పరమపదించిన తమ కుటుంబ సభ్యులకు, పితృదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు బ్రాహ్మణులకు వస్త్ర దానం, వస్తువులను దానం చేశారు. గరుడ పురాణం ప్రకారం ఈ రోజు పితృదేవతలకు విశేషమైనదని, వాయు రూపంలో తమ కుటుంబ సభ్యులు తమకు అర్పించే తర్పణంను తప్పక స్వీకరించి ఆశీర్వదిస్తారని ప్రతితీ. ఇంతటి విశిష్టత కలిగిన మహాలయ అమావాస్యను హిందువులు ప్రత్యేక పండుగగా భావించి తమ పితృదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం, సాత్విక ఆహారాన్ని భుజించడం, దానధర్మాలు నిర్వహించడం హిందూ సంప్రదాయాలకు నిదర్శనమని అర్చకులు సుబ్బు శర్మ వార్తకు తెలియపరిచారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి ని కలిసిన మండల వైసీపీ నాయకులు

రామసముద్రం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆయన స్వగృహంలో ఆదివారం రామసముద్రం మండల వైసీపీ నాయకులు మాజీ జిల్లా వైసీపీ ఎక్స్ క్యూటీవ్ మెంబెర్ కొండూరు కృష్ణా రెడ్డి, మండల వైసీపీ రైతు సమైక్య అధ్యక్షులు పురాండ్ల పల్లె ఈశ్వర్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, రెడ్డిపల్లె రెడ్డెప్ప, వెంకటరమణ, శేఖర్ యూత్ కన్వీనర్ బాలాజీ కార్యకర్తలు మాజీ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# స్వస్థ నారీ శశక్త్ పరివార్ అభియాన్



తొండూరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :
తొండూరు మండలం స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాంను సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో డాక్టర్. శ్రావణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిరి. ఈకార్యక్రమమును డిప్యూటీ డి.యం అండ్ హెచ్.ఓ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వి.ఓబులేసు సర్పంచ్, జెడ్.పి.టి.సి బి.రామమునిరెడ్డి, రామ సూరరెడ్డి, వి.గంగయ్య యాదవ్ లు కలిసి ప్రతిజ్ఞతో ప్రారంభించారు. స్పెషలిస్ట్ డాక్టర్లు సిరి జనరల్ ఫిజీషియన్, మనస్విని గర్భకోశ వ్యాధుల స్పెషలిస్ట్, డా.వై.సారికారెడ్డి దంత వైద్యులు , బి.యన్. నాయక్ ప్రజలకు వైద్యసేవలందించారు. జి.వి లక్ష్మీదేవి అప్తాల్మిక్ ఆఫీసర్ కంటిపరీక్షలు నిర్వహించారు. డి ప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆర్.ప్రసన్నలత కిశోరబాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఐ. సి.టి.సి కౌన్సిలర్. కె.వెంకటసుబ్బయ్య హెచ్.ఐ.వి గురించి అవగాహన కల్పించిరి.ఆరోగ్యమిత్ర సురేష్ రెడ్డి అభ రిజిస్ట్రేషన్, ఆరోగ్య విస్తారణాధికారి డి సుబ్రమణ్యం అంటువ్యాధులైన మలేరియా, టి.బి , డయేరియా మొదలగు వ్యాధులపై అవగాహన కల్పించారు. మాతాశిశు సంరక్షణ సేవలగురించి ఆర్. ప్రసన్నలత అవగాహన కల్పించారు. పి.హెచ్.సి సిబ్బంది, సి.హెచ్. ఓ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు చెందిన గర్భిణీలకు శీమంతం ఆర్.ప్రసన్నలత చేసి వారిని సారె తో సత్కరించి పౌష్టికాహారం అందజేశారు.

## ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



ప్రతి నెల మూడవ ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య హాస్పిటల్ నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నాడు 53వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 45 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 23 మందికి ఉచితంగా ఇసిజి మరియు 9 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు. డాక్టర్ హరిత 34 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స,సూచనలు అందించారు.

## నేటి నుండి శరన్నవరాత్రి ఉత్సవములు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేట శ్రీమత్ కన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారిశాలలో కొలువై ఉన్న శ్రీ వాసవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను సోమవారం నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు రాజంపేట ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు గ్రందే సత్యనారాయణ గుప్త, ఉపాధ్యక్షులు దోర్నాల వెంకటేష్, సనిశెట్టి రమేష్ బాబు, కార్యదర్శి పత్తి నాగరాజులు తెలిపారు. ఈమేరకు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి నగర వ్యాప్తంగా పంపిణి చేశారు. ఈ ఉత్సవాలను సోమవారం నుండి ప్రారంభమై వచ్చేనెల 3వ తేదితో ముగుస్తాయని చెప్పారు. సోమవారం రాత్రి దీక్షా బంధన అలంకారంతో అమ్మవారు దర్శనమివ్వనున్నారు. 2వతేది శ్రీ రాజరాజేశ్వరిదేఇ అలంకారంతో అమ్మవారు దర్శనం ఉంటుందన్నారు. రాత్రికి పారువేట ఉత్సవంలో భారీ బాణా సంచాతో రావణదహన కార్యక్రమాన్ని పాతబస్టాండ్ కూడలిలో కన్నుల పండుగగా నిర్వహిస్తామని తెలిపారు 3వతేది ఊంజలి సేవతో శరన్నవరాతులు ముగుస్తాయని ఈనెల 29న బిందెసేవ, విజయదశమి రోజున ప్రత్యేక సాంస్కృతిక వేడుకలతోపాటు మహర్నవమి రోజున గుండప్రవేశం కార్యక్రమాలు ఉంటాయని, రాజంపేట పరిసర ప్రాంతాల భక్తాదులు విచ్చేసి అమ్మవారిని దర్శించి ఆశీస్సులు పొందాలని పేర్కొన్నారు.

## ఘనంగా గురజాడ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:
స్థానిక శ్రీరాములు పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు 162వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురజాడ వారి చిత్రపటానికి డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ గురజాడ వారి సమకాలీనంలో వేళ్ళూనుకొనిపోయిన బాల్యవివాహాలు, నిరక్షరాస్యత, మూఢనమ్మకాలు,కులమత విభేదాలు మొదలైన సమస్యలపైన తన కవిత్వంతో తిరుగుబాటు చేసిన యోధుడని ఖండకావ్యాలు,కథానికలు, నాటకాలు, గేయ కావ్యాలు మొదలైన ప్రక్రియల్లో రచనల ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చారన్నారు. శ్రీశ్రీ, ఆరుద్ర, కృష్ణశాస్త్రి మొదలైన కవులకు మార్గదర్శకులయ్యారని ముత్యాల సరాల పేరుతో కొత్త ఛందస్సును తానే సృష్టించుకుని రాసిన దేశభక్తి, కన్యక, పూర్ణమ్మ, లవణరాజు కల,కాసులు మొదలైన గేయాలు రచించి తెలుగువారి హృదయాల్లో చెరగని స్థానం పొందారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్లటా రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, కోశాధికార్నిగాధర్, మధు , సుబ్బారెడ్డి రామిరెడ్డి, కిషోర్ అల్టాఫ్, వేమనారాయణ, భాస్కర్,నరసయ్య, కుమారి సుజాత పాల్గొని నివాళులు అర్పించారు.

## సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త
సిఎం సహాయనిధి పథకాన్ని నిరుపేద మధ్యతరగతి రోగులు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచించారు. ఆదివారం నియోజకవర్గంలోని 67 మంది పేద రోగులకు రూ.53 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల కొండారెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం సహాయ నిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చొరవతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల్లో ఎక్కువ మొత్తంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు చేసిన విమర్శలకు ఏమని సమాధానం చెప్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఘాటుగా స్పందించారు. రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తాను కూటమి ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెనుకాడనని ప్రజలు మేలు జరుగుతుందని భావిస్తే తాను అన్నిటిలో పాల్గొంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, ఇవి సుధాకర్ రెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి,మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, వద్ది బాలుడు,బేపారి గౌస్ బాషా, జింకా రామకృష్ణ, శ్రీనివాసుల రెడ్డి, సుబ్బిరెడ్డి, సిద్దయ్య,చల్లా రవి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## కరపత్రం విడుదలలో సంబంధం లేదు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త
పట్టణంలో ఇటీవల ఎకే రామాంజనేయులు పేరుతో కొంతమందిపై ఆరోపణలు చేస్తూ కరపత్రాలు విడుదల చేయడంలో తనకు ఎలాంటి సంబంధం లేదని తాను కాణిపాకం వినాయక స్వామి ప్రమాణానికి సిద్ధమని, ఆ కరపత్రంలోని అంశాలు అసత్యాలని ఆరోపణలకు గురైన ప్రముఖ న్యాయవాది బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోసంగి వెంకట సుబ్బారెడ్డి టిడిపి నాయకులు కౌన్సిలర్ వందనూరు మురళీధర్‌రెడ్డి లు కాణిపాక వినాయక స్వామి దగ్గర ప్రమాణం చేసేందుకు సిద్ధమా అని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విడుదలైన కరపత్రాల విషయంలో తన పాత్ర ఉందని తనపై వచ్చిన ఆరోపణలు ఆయన తీవ్రంగా ఖండించారు. ఆ కరపత్రం తనతోపాటు మరి కొంతమందికి పోస్టల్ ద్వారా వచ్చిందని మొదటగా చూసిన నేను అందులోని ఆరోపణలు ఎదుర్కొంటున్న వెంకట్ సుబ్బారెడ్డికి ఫోన్ ద్వారా విషయం తెలుపగా ఆ కరపత్రాన్ని వాట్సప్ ద్వారా పంపమని కోరారని తాను అతనికి పంపించానన్నారు అంతే తప్ప ఆ కరపత్రం విడుదల విషయంలో ఎలాంటి సంబంధం లేదని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సి ఎస్ కాజా మొహిద్దీన్ కౌన్సిలర్ లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాతకోట వంశీధర్ రెడ్డి ద్వార్శల గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దిగువ వంకకు కల్వర్టు నిర్మించండి..

సుండుపల్లె, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మడితాడు గ్రామపంచాయతీ నాయుని వారిపల్లి వద్ద కృష్ణా రెడ్డి చెరువు దిగువ వంకను రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్థానిక జనసేన శ్రేణులుతో కలిసి వంకను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ప్రజలు మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా వంక నుండి ఎక్కువగా వరద నీరు ఉధృతంగా ప్రవహించే సమయంలో నాయునివారి పల్లెలతో పాటుగా సుమారు15 గ్రామాల ప్రజలు వ్యవసాయ పంట పొలాల్లోకి అనునిత్యం రాకపోకలు జరుగుతుంటాయి, అలానే పశువులు, గొర్రెలు, మేకలు మేపుటకు ఆ వంక దాటుకుని వెళ్ళాలి. అధిక వర్షాలు వచ్చినప్పుడల్లా ఆ వాగు దాటలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. జనసేన నేత స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి ఇక్కడి సమస్యను పరిష్కారమయ్యేటట్లు చూసి ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరపున తగిన నిధులు మంజూరు చేపించి వీలైనంత త్వరగా కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానికులు చుట్టుపక్కల గ్రామస్థులు రైతులు జనసేన కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## రెండు వాహనాలు ఢీ - డ్రైవర్లకు గాయాలు

ముద్దనూరు. సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



మండలంలోని కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారిలో ఉమ్మారెడ్డిపల్లె గ్రామ సమీపంలో ఆదివారం లారీ, అశోక్ లేలాండ్ వాహనం ప్రమాదవశాత్తు ఢీకొన్న ఘటనలో అశోక్ లేలాండ్ వాహనం మరియు లారీ ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో జమ్మలమడుగు మండలం కన్నెల్లూరు గ్రామానికి చెందిన వాహన డ్రైవర్ రాజేష్‌ను, లారీ డ్రైవర్ సంజీవను 108 సిబ్బంది అతికష్టం మీదబయటకు తీసినట్లు స్థానికులు పేర్కొన్నారు. స్థానికుల వివరాల మేరకు తాడిపత్రి నుంచి జమ్మలమడుగు వైపు అశోక్ లేలాండ్ వాహనం, పిడుగురాళ్ల నుంచి అనంతపురం పట్టణానికి పెయింట్ లోడుతో వెళుతున్న లారీ ప్రమాదవశాత్తు ఢీకొన్నట్లు తెలిపారు. గాయపడిన ఇరువురిని సిబ్బంది ప్రథమ చికిత్స అందిస్తూ ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. ఈ జాతీయ రహదారి తరచూ ప్రమాదాలకు నిలయంగా ఉందని , నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టకపోవడంతో వరుస ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరారు.

## అగ్రనేతల మార్గదర్శకత్వం కొత్త ఉత్సాహం ఇచ్చింది

పీలేరు, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



అగ్రనేతలను కలిసిన బెజ వాడ దినేష్

నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్, విజయవాడలోని నోవోటెల్ హోటల్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్‌ని, ఎమ్మెల్సీ నాగేంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. అలాగే ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, పార్టీకి ఊపిరన్నారు. పార్టీకి సంబంధించి నియోజకవర్గం కార్యకలాపాలపై అగ్రనేతలతో నేరుగా చర్చించడం చాలా సంతోషకరం. నాయకులు ఇచ్చిన మార్గదర్శకత్వం పీలేరు నియోజకవర్గంలో పార్టీ బలపరిచేందుకు నాకు కొత్త ఉత్సాహం ఇచ్చింది. త్వరలో మరింత చురుకుగా పనిచేసి, కార్యకర్తలకు అండగా నిలబడతానన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు డిఎను ప్రకటించాలి

బద్వేలు, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):



ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు దసరా కానుకగా డిఎను ప్రకటించాలని డెమోక్రటిక్ జిల్లా అధ్యక్షులు మానుగుంట రవిశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం చొరవ చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వానికి ఉచిత కానుకలు గుర్తుకు వచ్చినట్లు ఉపాధ్యాయుల ఇబ్బందులుకు గుర్తుకు రావా అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇంతవరకు ఒక్క డీఏ కూడా ప్రకటించపోవడం దారుణమన్నారు. వీలైనంత త్వరగా మధ్యంతర భృతిని ప్రకటించడం తోపాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్ ఎనాక్యాష్‌మెంటు బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కడప జిల్లా అధ్యక్షునిగా బొగ్గేటి శివ శంకర్ రెడ్డి

కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 21ప్రభాతవార్త:
కడప జిల్లా ఏపి పిఈటిస్ ఎస్ ఏ పి ఇ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ఆదివారం కడప నగరంలో జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. కడప జిల్లా అధ్యక్షునిగా బొగ్గేటి శివశంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.విక్టర్, ట్రెజరర్‌గా పి.శివ కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా జోసెఫ్ లక్ష్మయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పర్యవేక్షకులుగా ఎస్.సాజిద్ వ్యవహరించారు. పరిశీలకులుగా సుబ్రమణ్యం రెడ్డి, డి.రవి కుమార్, కె.వీరాంజనేయులు వ్యవహరించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది వ్యాయామ ఉపాధ్యాయునీ ఉపాధ్యాయుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి అభినందనలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్ కిరణ్, జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి ఎం.శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రజలకు ఇచ్చిన దసరా నవరాత్రుల కానుక

పీలేరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త;



పీలేరు జీఎస్టీ పన్ను విషయంలో 99 శాతం వస్తువులపై కేవలం ఐదు శాతం జిఎస్టి పన్ను మాత్రమే విధించి ఈ పన్ను విధానం రేపటి నుంచి దేశమంతా అమల్లోకి రావడం హర్షనీయమని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు బి. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అలాగే సామాన్య మధ్యతరగతి ప్రజలకు మరియు ఉద్యోగులకు సంవత్సరానికి 12 లక్షల వరకు పన్ను మినహాయించడం, ప్రజలందరికి కొనుగోలు శక్తిని పెంచే విధంగా ఈ కొత్త పన్ను విధానం వల్ల ప్రజలందరూ లబ్ధి పొందడానికి వీలయిందన్నారు. కొన్ని వస్తువుల పైన అయితే జిఎస్టి పన్ను పూర్తిగా మినహాయించడం జరిగిందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన ఈ జీఎస్టీ పన్ను సడలింపు విధానం దసరా పండుగ కానుకగా సామాన్య ప్రజలందరూ హర్షించడం జరుగుతుందని చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీగా కూకట్లపల్లె బాబు

కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:



కడప నగరానికి చెందిన 14 వ డివిజన్ కార్పొరేటర్ కె.బాబు ను వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయి. ఆదివారం కడపలో కార్పొరేటర్ బాబు మాట్లాడుతూ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అవ్వడానికి పాటుపడతానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులను టార్గెట్ చేస్తుందని విమర్శించారు. దళితులపై చేస్తున్న దాడులను, అన్యాయాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్య వహిస్తున్న పిఠాపురంలో దళితులకు రక్షణ కరువైందని బాధను వ్యక్తం చేశారు. నాకు ఈ అవకాశం కల్పించిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కడప మేయర్ సురేష్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయాలు

రామసముద్రం సెప్టెంబర్ 21ప్రభాతవార్త



మండలంలో ప్రముఖ ఆలయాలలో దసరా వేడుకలకు ఆలయాల వద్ద పచ్చని తోరణాలు విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబవుతున్న దేవాలయాలు ప్రతి రోజు వివిధ అలంకరణలతో అమ్మవారు భక్తులకు దర్శన ఇవ్వనున్నారు. తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో వెలిసిన మారేమ్మ ఆలయం, సీతారామాంజనేయస్వామి ఆలయం, మండలకేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయం, గుంతలపేట చౌడేశ్వరి ఆలయం, కన్యాకాపరమేశ్వరి ఆలయం, ఎంబాడి, గంపనపల్లె చౌడేశ్వరి ఆలయాలలో తొమ్మిది రోజులు పాటి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు ఆలయాల ప్రధాన అర్చకులు తెలిపారు.

## మూర్ఛవ్యాధి గ్రస్తులకు వైద్యచికిత్సలు




వైద్యచికిత్సలు నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్టనందు గల వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఆదివారం మూర్ఛవ్యాధి వారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 30మందికిపైగా మూర్ఛవ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వెలుగు స్కూల్ కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్యశిబిరం జరిగింది. విజయవాడ జిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాలం శివనారాయణ న్యూరో సర్జన్‌చే ఈ వైద్యశిబిరం జరిగింది. వైద్యులు రాయదుర్గం జగదీష్, పులివెందుల కొండారెడ్డి, కదిరి నరిసిరెడ్డిలు పాల్గొని మూర్ఛవ్యాధిగ్రస్తులకు వైద్యచికిత్సలు నిర్వహించారు. ఈసందర్భంగా వెలుగు స్కూల్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒక్కసారి మూడవ ఆదివారం మూర్ఛవ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్యక్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూర్ఛవ్యాధిగ్రస్తులు ఈ వైద్యక్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగుస్కూల్ కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డెన్‌స్వీటీ, సోషల్‌వర్కర్ గీత, ఏఎన్ఆర్ గీతలు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్‌కు ఘనసన్మానం

మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :
మదనపల్లె మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులకు ఘనసన్మానం జరిగింది. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు వైస్ ఛైర్మెన్‌కు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయడం పట్ల అధిష్టానం గుర్తించి రామిశెట్టి ఆంజినేయులకు మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లె యోగేశ్వర్‌బాబు(పెదబాబు) రామిశెట్టి రత్నమయ్య, ఆర్.రమేష్, జి.రమేష్, సత్యం, ఆర్‌వి.రెడ్డప్ప, గుండ్లపల్లె ప్రభాకర్, మంజు, ప్రసాద్, నాగరాజు, నరసింహులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



వైస్‌ఛైర్మెన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## లలితదేవికి 11 రోజుల పాటు ఘనంగా అలంకరణ

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :



దసరా పర్వదినం సందర్భంగా 11 రోజుల పాటు స్థానిక పాత మార్కెట్ లోని లలితాదేవి దేవి, రతనాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అమ్మవారికి విశేష అలంకారాలు నిర్వహిస్తున్నామని ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక ఆలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలి రోజు రాజరాజేశ్వరీ అలంకరణ, రెండవ రోజు భవానీ దేవి అలంకరణ, మూడవ రోజు శారదా దేవి అలంకరణ, నాలుగవ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణ, ఐదవ రోజు శ్రీదేవి వనవిహారిణి అలంకరణ, 6వ రోజు ధనలక్ష్మి అలంకరణ, 7వ రోజు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణ, 8వ రోజు సరస్వతి అలంకరణ, బిందెసేవ, 9వ రోజు మహిషాసుర మర్ధిని దేవి, 10వ రోజు లక్ష్మి వెంకటేశ్వర స్వామి అలంకరణ, విజయదశమి రోజున విజయలక్ష్మి దేవి అలంకరణ నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## ఆటో డ్రైవర్లు ఖచ్చితమైన నిబంధనలు పాటించాలి



బద్వేలు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త
ఆటో డ్రైవర్లు ఖచ్చితమైన నిబంధనలు పాటించాలనీ అర్బన్ సి ఐ లింగప్ప ,ఎస్సైలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని పలు ఆటో డ్రైవర్లకు వారు సూచనలు ఇచ్చారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్లు కచ్చితంగా ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ ,సర్టిఫికెట్ మరియు పొల్యూషన్ సర్టిఫికెట్లు కలిగి ఉండవలెనని వివరించడమైనది. అలా లేకపోతే మోటార్ వాహన యాక్ట్ ప్రకారం చర్యలు చతీసుకుంటా మని తెలపడమైనది. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు ఎవరైతే సైలెన్సర్లు తీసివేసి శబ్ద కాలుష్యం కలుగజేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొను వారమని తెలపడమైనది. మద్యం సేవించి వాహనాలు నడిపిన చర్యలు తప్పమన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం



కలికిరి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:
మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని మర్రికుంటపల్లె మెయిన్ రోడ్డులో నెలకొన్న మంచినీటి సమస్యను స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పరిష్కరించడం జరిగింది. ఇటీవల విద్యుత్తు లైన్ ఏర్పాటు చేసే పనుల్లో భాగంగా పైపులైన్లపై స్తంభాలు నాటడంతో పైపులైన్లు పగిలి గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని స్థానికులు సర్పంచ్ దృష్టికి తెచ్చారు. ఆదివారం సర్పంచ్ వెంటనే స్పందించి విద్యుత్తు స్తంభాన్ని పక్కన ఏర్పాటు చేసి పైపులైను మరమ్మతులు చేయించారు. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎర్రచందనం స్మగ్లర్ అదుపులోకి



కలికిరి, సెప్టెంబరు 21, ప్రభాతవార్త:
కలికిరి-కలకడ రోడ్డు మార్గంలోని అయోధ్య గ్రామ సమీపంలో దాగి ఉన్న ఎర్రచందనం స్మగ్లర్లను ఆదివారం కలికిరి సీఐ అనిల్‌కుమార్ తన సిబ్బందితో స్మగ్లర్లను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. వారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అప్పగించిన సంఘటన కలికిరిలో చోటు చేసుకుంది. శనివారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాలతో స్మగర్లను సుండుపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండడంతో ఆ సమయంలో ఎర్రచందనం స్మగ్లర్లు పారిపోవడం జరిగింది. దీంతో పోలీసులు అప్రమత్తమై స్మగ్లర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. స్మగ్లర్లను అరెస్టు చేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. దీంతో కలికిరి సీఐ తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టడం అయోధ్య సమీపంలో దాగి ఉన్న 9 మందిస్మగ్లర్లను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అప్పగించారు.

## నేటి నుంచి మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి దసరా మహోత్సవాలు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త :
స్థానిక పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి దేవాలయంలో 2025వ సంవత్సరానికి గానూ దసరా మహోత్సవాలు మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం స్థానిక ఆలయంలో వారు ఈ విషయమై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొలి రోజు ఆదిలక్ష్మి దేవి అలంకరణ, 2వ రోజు ధాన్య లక్ష్మి దేవి అలంకరణ, 3వ రోజు ధైర్యలక్ష్మి అలంకరణ, 4వ రోజు గజలక్ష్మి దేవి అలంకరణ, 5వ రోజు మోహినీ వన విహారిణీ దేవి అలంకరణ, 6వ రోజు సంతాన లక్ష్మీదేవి అలంకరణ, 7వ రోజు మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి అలంకరణ, 8వ రోజు సరస్వతి దేవి అలంకరణ, 9వ రోజు కాళింగ మర్దిని దేవి అలంకరణ, 10వ రోజు ధనలక్ష్మి అలంకరణ, విజయదశమి రోజున శమీ దర్శనం రోజున విజయలక్ష్మి దేవి అలంకరణ గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని వివరించారు. కావున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అరవ చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు వి.వి. సుధాకర్ రెడ్డి, గజ్జల వెంకట భాస్కర రెడ్డి, కోశాధికారి లేపూరు రామాంజనేయులు, కార్యవర్గ సభ్యులు సుంకర మురళీ తదితరులు పాల్గొన్నారు.



# శరన్నవరాత్రి ఉత్సవాలకు రాజంపేట ముస్తాబు






**రాజంపేట, సెప్టెంబర్21 ప్రభాతవార్త**

శరన్నవరాత్రి ఉత్సవాలకు రాజంపేట పట్టణం ముస్తాబయింది. జిల్లాలోని ప్రొద్దుటూరు తర్వాత అత్యంత వైభవంగా జరిగే దసరా ఉత్సవాలలో రాజంపేట కూడా ముందంజలో ఉంది. అందుకే ఇక్కడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాలకు 20 రోజులు ముందు నుంచి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమ్మవారి శాల ఆలయ ముఖద్వారం తో పాటు ఆలయం దక్షిణం వైపు, పడమటి వైపు, ఉత్తర వైపు విద్యుత్ విద్యుత్ దీపాలంకరణతో దసరా ఉత్సవాల శోభ కనిపిస్తోంది. దక్షిణం వైపున అమ్మవారి ఆలయానికి వెళ్లే దారిలో భారీ ఎత్తున సెట్టింగ్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అమ్మవారి శాల వెనుక వీధి అంతా రంగురంగుల విద్యుత్ దీపాలను చూడముచ్చటగా ఏర్పాటు చేశారు. ఆలయం నలు వైపులా పలు దేవత మూర్తులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మరోవైపు వీర చౌడేశ్వరి ఆలయం కమిటీ కూడా శరన్నవరాత్రి ఉత్సవాలను భారీగా నిర్వహిస్తోంది. రెడ్డి వారి వీధిలో ఆలయానికి వెళ్లే దారిలో పెద్ద ఎత్తున సెట్టింగ్ ఏర్పాటు చేశారు. ఇరువైపులా అమ్మవారి చిత్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా సాధు కామాక్షమ్మ ఆలయంలో కూడా దసరా వేడుకలను నిర్వహిస్తారు. మన్నూరు లోని చౌడేశ్వరి ఆలయంలోనూ ఉదయగిరి ఎల్లమ్మ ఆలయంలోనూ తొమ్మిది రోజులపాటు దసరా ఉత్సవాలను వేడుకగా చేస్తారు.

# బికెపల్లె అక్రమాలపై ఉద్యోగులపై చర్యలు తీసుకొంటాం : ఎమ్మెల్యే

**మదనపల్లె, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని రెండవ వార్డుకు సంబంధి బికెపల్లి రెవెన్యూ పరిధిలో జరిగిన భూ అక్రమాలపై సంబంధిత రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకునేందుకు ఉన్నతాధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం బికెపల్లి వైఎస్ఆర్ కాలనీలో ఎమ్మెల్యే టిడిపి నాయకులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2009-14లో ప్రభుత్వం మంజూరు చేసిన కాలనీల్లో పేదలు ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. వైసిపి పాలనలో ఆ పార్టీ నేతలు ఇండ్ల స్థలాల కబ్జాలకు పాల్పడ్డారని వారికి సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది, ట్రాన్స్‌కో అధికారులు సహకరించడంతో పెద్దఎత్తున అవినీతి జరిగినట్లు గుర్తించామన్నారు. అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరించడంతోనే అవినీతి జరిగిందన్నారు. వైసిపి నేతలు ఇంటిస్థలాలు కబ్జా చేసి పేదల కడుపుకొట్టారన్నారు. మదనపల్లెలో 1000కి పైగా ఇంటిస్థలాలు కబ్జాకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారన్నారు. అవినీతికి సహకరించిన విఆర్ఓ ప్రవీన్, సచివాలయ అడ్మిన్ అశోక్‌నాయక్, ట్రాన్స్‌కో లైన్‌మెన్ అశోక్‌లను సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డిఈ గంగాధర్, రెండవ వార్డు ఇన్‌చార్జ్ రఘుపతినాయుడు, మార్కెట్ యార్డు డైరెక్టర్ డ్యాన్స్ రెడ్డప్ప, సాయికరణ్, రాజేష్, రెడ్డి రాయల్, శ్రీనివాసులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. చిత్తూరు బస్టాండులో జరుగుతున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే మున్సిపల్ కమీషనర్ ప్రమీళతో కలసి పరిశీలించారు. ఎన్నోఏళ్ళుగా గుంతల రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంతంలో రూ.5లక్షలతో నిర్మాణపనులు చేపట్టడంతో ఎమ్మెల్యేను పలువురు అభినందించారు.



విలేకర్లతో మట్లాడుతున్న ఎమ్మెల్యే

# వైభవంగా పితాలయ అమావాస్య పూజలు



లింగోద్భవ మహాశివునికి అన్నాభిషేకం



పితృదేవతలకు పూజలు చేస్తున్న దృశ్యం

**వాల్మీకిపురం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**

వాల్మీకిపురం పడమర పొలిమేర శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి సమూహ ఆలయంలో ఆదివారం పితృ మహాలయ అమావాస్య పూజలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి. సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవ ట్రస్ట్ వ్యవస్థాపకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, అభిరామ్ స్వామి శాస్త్రోక్తంగా ఆలయంలో వెలసిన జగన్మగళ గోముఖదేవి సమేత లింగోద్భవ మహాశివ దేవునికి పాలు, పసుపు, కుంకుమ, చందనం, విభూది, నారికేల అభిషేకం, అన్నాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు .ఏకవార పితృదేవతా ప్రీతిగా పితృసూక్త హోమం, పెద్దల పేరున హోమాదీ కార్యక్రమాలు చేశారు. విశిష్ట మైన ,పవిత్రమైన, ఉత్తమ గతులు ప్రసాదించాలని పూజలు చేశారు. భక్తులకు అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పితృ దేవతలకు సద్గతులు కలగాలని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మురళీమోహన్, పద్మ, కోమల, వెంకటేష్ బాబు, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

**జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలని కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు, ఆదివారం సాయంత్రం ఆర్యవైశ్య వర్తక సన్నఘ కమిటీ ట్రెజరర్ భూపాలం నాగరాజా రావు, ఉపాధ్యక్షులు యాదాళ్ల కృష్ణమూర్తి, దర్శి సుబ్బరాజా, జాయింట్ సెక్రటరీ దిందుకుర్తి సుబ్బరాయుడు మరియు యువజన సంఘం సభ్యులు భూపాలం రాఘవేంద్రరావు, పైడిమర్రి సురేష్ బాబు, సుబ్రహ్మణ్యం, యాదాల పవన్ కుమార్ పలువురు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దసరా ఉత్సవాల ఆహ్వాన పుస్తకాన్ని అందజేశారు. అనంతరం డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలన్నారు ఆర్యవైశ్యులందరూ కూడా దసరా పండుగను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వారు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరవ శ్రీనివాసులు రెడ్డి, పొన్నవోలు సాంబశివారెడ్డి, రాధాకృష్ణారెడ్డి పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గురజాడ అడుగుజాడ ఆదర్శం

**వేంపల్లి: సెప్టెంబర్ 21 (ప్రభాత వార్త):**

స్వర్గీయ గురజాడ అప్పారావు నవయుగ వైతాళికుడని, ఆయన అడుగుజాడలు అందరికీ ఆదర్శనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లి లో స్వర్గీయ గురజాడ 163 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ "దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అన్న అమర సందేశాన్ని సమాజానికి అందించిన దేశభక్తుడు, సంఘసంస్కర్త గురజాడ అని కొనియాడారు. స్త్రీ జనోద్ధరణ, సంఘసంస్కరణ,భాషోద్యమం ఈ మూడింటిని సమంగా నడిపించిన మార్గదర్శి గురజాడ అని కీర్తించారు. నాటి సమాజం మీద గురజాడ విసిరిన సాహితీ బ్రహ్మాస్త్రం కన్యాశుల్కం నాటకం .ఒక గిరీశం, బుచ్చమ్మ , మధుర వాణి తెలుగు నాటకంలో సజీవ పాత్రలు.ఆయన రాసిన పుత్తడిబొమ్మ పూర్ణమ్మ , ముత్యాల సరాలు, సుభద్ర, నీలగిరి పాటలు గురజాడ ప్రతిభకు ఆనవాలు. గురజాడ అడుగుజాడలు సమాజ ప్రగతికి మైలురాళ్ళని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నర్రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ ,అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వేమా నాగరాజా ,ఐచర్ రమణ , బండారు వెంకటేశు, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చిట్వేలి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ఆదివారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్రాలతో,ఆభరణాలతో, వివిధ పరిమళాల పూలతో అర్చకులు దివ్యంగా అలంకరించారు. సాయంత్రం బెంగళూరుకి చెందిన పద్మ రాజు రామచంద్రరాజు కుటుంబం వైభవంగా చండీ హోమం నిర్వహించారు. అర్చకులు మృత్యుంజయ వేదమంత్రాలతో యజ్ఞాది క్రతువులను పెద్ద ఎత్తున హోమం చేపట్టారు.మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు.కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.ఆలయ పెద్దలు భక్తాదులందరికి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.



# 10మంది జూదరులు అరెస్ట్

**దువ్వూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్ద భాకరాపురం సమీపంలోని కంపచెట్లలో ఆదివారం రాత్రి జూదం ఆడుతున్న 10మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 66వేల 400నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడి చేశామన్నారు. ఈ శిబిరంలో 12 మంది ఉండగా 10మంది పోలీసుల అదుపులోకి వచ్చారని మిగిలిన ఇద్దరు పారిపోయినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 66 వేల 400 రూపాయలు నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు అందరూ ఆహ్వానితులే



కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి

**పీలేరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**

పీలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రౌద్రాల అంకాళమ్మ దేవస్థానం నందు సెప్టెంబర్ 22వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ 11 రోజుల పాటు భక్తాదులకు శ్రీశ్రీశ్రీ రుద్రాల అంకాళమ్మ దర్శన మివ్వనున్నట్లు దేవస్థానం చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు భక్తులకు కరపత్రాలు పంపిణీ చేశారు. 11 రోజులు పాటు అమ్మవారికి వివిధ అలంకరణలో దర్శనమిస్తారని ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి తెలిపారు. సమీప గ్రామాలు, పట్టణ ప్రజలు. భక్తాదులు భక్తిశ్రద్ధలతో తమ మొక్కుబడులు తీర్చుకోవాలని. అందరికి ఆహ్వానం పలికారు. 22 నుండి రెండవ తేదీ వరకు శ్రీ అంకాలమ్మ అమ్మవారికి కలసస్థాపన పంచామృత అభిషేకం ప్రత్యేక అలంకారములు అర్చనలు నిర్వహించునున్నట్లు ఆలయ చైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 6:30 కు 11 రోజులపాటు లలితాదేవి కుంకుమార్చన జరగనున్నట్లు కూడా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయ చంద్రారెడ్డి, షామియానా జయన్న, ఆలయ కమిటీ నెంబర్లు భాస్కర్ రెడ్డి, రమణ రాజన్న భక్తాదులు పాల్గొన్నారు.

# నేటి నుంచి దేవి శరన్నవరాత్రులు ప్రారంభం

**ఒంటిమిట్ట సెప్టెంబర్ 21( ప్రభాతవార్త)**



ఈనెల 22 సోమవారం నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండల కేంద్రమైన ఒంటిమిట్టలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆదివారం అమ్మవారి శాల అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు తెలియజేశాడు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ సోమవారం నుంచి 2వ తేదీ వరకు పది రోజులపాటు దసరా ఉత్సవాలు మండల పురోహితులు మరియు కోదండ రామస్వామి ఆలయ ఆస్థాన పురోహితుడు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశాడు. పది రోజులపాటు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో సహాయకులుగా ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ (బాలు స్వామి) రామావుజుల. శ్రీకాంత్ శర్మ, పురాణం. నాగ శేష ఫణి శర్మ, ఏలేశ్వరం. గురు దీక్షిత్ శర్మ వ్యవహరిస్తున్నట్లు స్పష్టం చేశాడు. అనంతరం పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ మాట్లాడుతూ దసరా ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు ఉదయం నుంచి వాసవి కనకా పరమేశ్వరి మాతకు పంచామృత అభిషేకాలు, విశేష వస్త్రధారణ ఉభయదారుల ఆధ్వర్యంలో అమ్మవారికి సహస్రనామ, అష్టోత్తర కుంకుమార్చనలు మహా నివేదన, మంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు సాయంత్రం సమయంలో అమ్మవారి దశావతార అలంకారాలు నక్షత్ర హారతులు ఉంటాయని కావున యావన్మంది ప్రజలు ఆలయానికి వచ్చి దసరా ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై ఉత్సవాలు విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది.

# ఘనంగా దసరా మహోత్సవాలు



**మైదుకూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**

మైదుకూరు ఆర్యవైశ్య సభ పాలకవర్గం అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్ ఆధ్వర్యంలో నంద్యాల రోడ్డు అమ్మవారి శాల ఆలయంలో ఘనంగా దసరా మహోత్సవాలు జరగనున్నాయి. సోమవారం నుండి దసరా మహోత్సవంలో భాగంగా నంద్యాల రోడ్డులో విద్యుత్ అలంకరణతో అమ్మవారి రూపం అలాగే పట్టణ నాలుగు రోడ్ల యందు విద్యుత్ కటౌట్ల దాత పత్తి సుబ్బారావు ఆధ్వర్యంలో చేపట్టారు. అంతేకాకుండా దసరా ఉత్సవాల్లో అమ్మవారి అలంకరణలు శ్రీ గాయత్రీ దేవి అలంకారం, శ్రీ పార్వతి దేవి అలంకారం, శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం (తోటోత్సవం), శ్రీ భువనేశ్వరి దేవి అలంకారం, శ్రీ భవాని దేవి అలంకారం, శ్రీ సరస్వతి దేవి అలంకారం (బిందెసేవ), శ్రీ మహిషా సురవర్ధిని అలంకారం (దుర్గాష్టమి), శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం (మహార్నవమి), శ్రీ విజయలక్ష్మి దేవి అలంకారం (విజయదశమి) శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అలంకారం (వసంతోత్సవం) రాత్రి 8:30 గంటలకు పవళింపు సేవ, ప్రతిరోజు అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సోమవారం మొదలు 03.10.2025 శుక్రవారం వరకు జరుగు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి యొక్క శరన్నవరాత్రి మహోత్సవములను తిలకించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరింపగలరని ఆర్యవైశ్య పాలకవర్గం సభ్యులు కోరారు.

# 12 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

**రాయచోటి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 12 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లె, ఎర్రవారిపాలెం,కలకడ,కలికిరి,గుర్రంకొండ,పెద్దమండెం,కదిరి,ఎన్.పీ.కుంట,చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 12 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష, చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,న్యాయవాది డాక్టర్ జి.ఎస్.బి.పవనిష్ రెడ్డి,కంటి వైద్యులు సురేష్ బాబు,భార్గవి,ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





# న్యాయవాదుల ఎన్‌రోల్‌మెంట్ ఆప్షనల్ ఫీజు వసూలు రద్దు

**(బార్ కౌన్సిళ్లకు సుప్రీం కోర్టు ఆదేశం)**

**బద్వేలు లీగల్, సెప్టెంబరు 21 ప్రభాతవార్త :**

అర్హులైన న్యాయ విద్యార్థులు ఆయా బార్ కౌన్సిళ్ళలో న్యాయవాదులుగా తమ పేర్లను నమోదు చేసుకునేటపుడు ఎటువంటి ఆప్షనల్ ఫీజులు వసూలు చేయరాదని సుప్రీం కోర్టు సుస్పష్టం చేసింది. న్యాయవాదులుగా పేరు నమోదు రుసుముతో పాటు ఇతర అదనపు రుసుములు కూడా వసూలు చేయడాన్ని కోర్టు తప్పు పట్టింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్స్ న్యాయవాదుల పేర్లను నమోదు చేసే సమయంలో తప్పనిసరిగా వసూలు చేయాల్సిన రుసుము కాకుండా ఇతర అదనపు రుసుములను వసూలు చేయడానికి వీలులేదని జస్టిస్ జె.బి.పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. పేర్ల నమోదుకు చట్టబద్ధంగా నిర్ణయించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని కూడా తెలిపింది. పట్టభద్రులైన న్యాయ విద్యార్థుల నుండి అదనపు రుసుములు వసూలు చేయరాదని గతేడాది జూలై నెలలో సుప్రీం కోర్టు తీర్పును వెలువరించినప్పటికీ కర్ణాటక బార్ కౌన్సిల్ అమలు చేయడం లేదంటూ దాఖలైన పిటీషన్‌ను ధర్మాసనం విచారించి ఈ ఉత్తర్వులను జారీ చేసింది. 1961 సంవత్సరం నాటి న్యాయవాదుల చట్టంలోని సెక్షన్-24 క్రింద నిర్దేశించిన దాని కంటే మించి బార్ కౌన్సిల్స్ పేర్ల నమోదుకు అదనపు రుసుము వసూలు చేయలేవని గౌరవ కుమార్ ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా (2024) తీర్పును ధర్మాసనం సమర్థిస్తూ సెక్షన్-24 లో నిర్దేశించినట్లుగా జనరల్ కేటగిరీకి చెందిన వారికి న్యాయవాదులుగా నమోదుకుగాను రు. 750/-లు రుసుము షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వర్గాలకు చెందిన వారికి రు.125/-లు రుసుము మించరాదని కూడా ధర్మాసనం పేర్కొంటూ లాయర్ల ఎన్‌రోల్‌మెంట్ ఆప్షనల్ ఫీజు వద్దంటూ బార్ కౌన్సిల్స్‌కు ఈ మేరకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. (కెఎల్‌జెఎ కిరణ్ బాబు ఎదిరి కర్ణాటక స్టేట్ బార్ కౌన్సిల్ రెప్రజంటెడ్ బై రమేష్ నాయక్ (ఎఫ్‌డిఎ) డెయిరీ నెం.16629/2025, డబ్ల్యుపి నెం.352/2023)

# నేటి శరన్నవరాత్రి మహోత్సవాలు

**రామాపురం సెప్టెంబర్ 21. ప్రభాతవార్త**

మండలంలోని నీలకంఠరావుపేట గ్రామం శ్రీ సాయినగర్‌లో వెలిసిన శ్రీ సద్గురు దర్గా స్వామీజీ దర్గా మాతాజీల శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. 22 తేదీన శ్రీ దుర్గా మాతాజీ రాజ రాజేశ్వరిదేవి అలంకరణలో దర్శనమిస్తుందని 23వ తేదీ దర్గా మాతాజీ భవానీ దేవి అలంకరణలో 24వ తేదీ శారదా దేవి అలంకరణలో 25 అన్నపూర్ణ అలంకరణలో 26వ తేదీ బిలవక్ష నివాసిని శ్రీ పార్వతీదేవి అలంకరణము 27వ తేదీ గజలక్ష్మి దేవి అలంకరణ 28వ తేదీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ 29న బిందెసేవ శ్రీ సరస్వతి దేవి అలంకారం 30న మహిషాసుర దేవి అలంకారం అక్టోబర్ 1 శ్రీ గాయత్రీ దేవి అలంకారం రెండున విజయలక్ష్మి దేవి అలంకరణము దర్శనం ఇస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ కొత్త తరంగాలపై గెస్ట్ లెక్చర్



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్యుత్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నాలుగవ సంవత్సరం విద్యార్థుల కోసం ఒక రోజు గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించారు. విద్యుత్ పరిశ్రమలో కొత్త తరం సాంకేతికాలు మరియు ప్రధాన మార్పుల ధోరణులు" అనే అంశంపై ఈ ఉపన్యాసం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ వక్తగా చెన్నై జెనరల్ ఎలక్ట్రిక్ (జి ఈ) సంస్థలో లీడ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శివ నాయక్ జారపాల హాజరై, విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. విద్యుత్ పరిశ్రమలో జరుగుతున్న ఆధునిక పరిణామాలు, పవర్ సిస్టమ్‌లో డిజిటలైజేషన్, మిషన్‌క్రిటికల్ టెక్నాలజీల ప్రాధాన్యతపై ఆయన విశదంగా వివరించారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి పి. బాలచెన్నయ్య అధ్యక్షత వహించగా, కోఆర్డినేటర్‌గా ఎస్. సురేష్ బాధ్యతలు నిర్వర్తించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఈ. సాయిబాబా రెడ్డి, రిజిస్ట్రార్ ఎన్. మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ ఎస్.ఎమ్.వి. నారాయణలు ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు ఈ ఉపన్యాసాన్ని ఆసక్తిగా విని, పరిశ్రమలో భవిష్యత్తు అవకాశాలపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కబడ్డీ జట్టుకు గౌతమి విద్యార్థినిల ఎంపిక





**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ సిఎస్ఈ విభాగానికి చెందిన కె హర్షిత, సెకండ్ ఇయర్ విభాగానికి చెందిన ఎం యశ్విని, ఎం సౌజన్య విద్యార్థినిలు జేఎన్టీయూఈ సౌత్ జోన్ మహిళా కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. అనంతపురంలోని అనంతలక్ష్మి కళాశాల నందు నిర్వహించిన జేఎన్టీయూఏ అంతర కళాశాలల కబడ్డ పోటీల నందు గౌతమి మహిళా కళాశాల విద్యార్థినిలు పాల్గొని జేఎన్టీయూఈ కబడ్డీ జట్టుకు ఎంపికైన కబడ్డి జట్టు సెంట్రల్ యూనివర్శిటి, చెన్నైలో అక్టోబర్ 1 నుండి 5 వ తేది వరకు జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు. జేఎన్టీయూఏ జట్టుకు ఎంపికైన విద్యార్థినిలను కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి , కో డైరెక్టర్ శైలూష , డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, ఫిజికల్ డైరెక్టర్లు ఓబయ్య, బెన్నిమాక్స్, వివిధ విభాగ అధి పతులు యాకూబ్ అలీ, జాబీర్, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినందించారు.

# చెయ్యేటి నది వద్ద అప్రమత్తంగా ఉండాలి

**పెనగలూరు సెప్టెంబర్ 21 ప్రభాతవార్త**

సుండుపల్లి మండలంలోని పించ ప్రాజెక్టు నుండి విడుదలవుతున్న వరద నీరు చయ్యేరులో ఉధృతంగా ప్రవహిస్తోంది. అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం లోని ఓబిలి మరియు అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని టంగుటూరు గ్రామాల మధ్య ఉన్న మట్టి రోడ్డు వరదనీటి ప్రవాహానికి కొంత దూరం కొట్టుకుపోయింది. అందువల్ల నందలూరు పెనగలూరు మండలాల సరిహద్దు గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నీళ్లలో మనుషులు దిగితే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయని ఓబిలి గ్రామ టిడిపి ఇన్చార్జ్ ఎస్ అమీరుల్లా అధ్యక్షతన గ్రామ పెద్దలు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు నీళ్లలో మనుషులు దిగకుండా కాపలా కాశారు. ఒకవేళ ఎవరైనా అటు ఇటు రావాలని ప్రయత్నాలు చేసినప్పుడు వారిని గట్టిగా మందలించి నీళ్లలో దిగకుండా చర్యలు చేపట్టారు. ఏ విషయంపై గ్రామ పెద్ద, టిడిపి నాయకుడు అమీరుల్లాతో మాట్లాడగా అసలే ఆదివారం ఆపై దసరా సెలవులు ప్రారంభమయ్యాయి ముఖ్యంగా యువకులు విద్యార్థులు నీళ్లలో ఈత కొట్టాలని ఆసక్తిగా వస్తుంటారు. వారిని నిలువరించి కాపాడేందుకే గ్రామ పెద్దల సహకారంతో ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. ఏటిలో నీటి ప్రవాహం బాగా తగ్గింతవరకు ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నారు.

